తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
06 నవంబర్ 2025
సంపుటి 79
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాదరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
06 నవంబర్ 2025
సంపుటి 79
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే
# కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి..?
- రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు ఉండకూడదో చెప్పాలని నిలదీత
- నేను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినన్న రేవంత్ రెడ్డి
- మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ

తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని విమర్శించారు. నియోజకవర్గంలో రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. కిషన్ రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినని అన్నారు. కొడంగల్‌లో తాను మూడు సార్లు గెలవడంలో మైనారిటీల సహకారం ....

☞ 3



## రాహుల్ గాంధీ ఓటు చోరీ విమర్శలు..
## కౌంటర్ ఇచ్చిన ఎన్నికల సంఘం

- హర్యానాలో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా? ఈసీ అని ప్రశ్న
- హర్యానా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నుంచి అభ్యంతరాలు రాలేదని వెల్లడి




తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : ఓట్ల చోరీ అంశంపై 'హైడ్రోజన్ బాంబు' పేరిట కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించగా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిస్పందించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, బ్రెజిల్ మోడల్‌కు కూడా ఇక్కడ ఓటు ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది. రాహుల్ గాంధీ ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? చెప్పాలని ఈసీ ప్రశ్నించింది. గత ఏడాది హర్యానాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపింది. పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది.

## రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం..! - కేటీఆర్

- ఎలాంటి తప్పు చేయలేదని, అందుకే భయపడేది లేదన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి 3 ఫీట్లు ఉన్నాడని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని చురక
- కాంగ్రెస్ రాష్ట్రాల ఎన్నికలు తెలంగాణ నుంచి డబ్బులు వెళుతున్నాయని వ్యాఖ్య



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఎందుకు భయపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నది 3 ఫీట్లే అని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని విమర్శించారు. ఆయన ఏదో పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తనను తాను అంతకంటే ఎక్కువగా ఊహించుకోవద్దని సూచించారు. తమపై పెట్టే ఉత్తి కేసులు నిలబడవని అన్నారు.

**ఎన్నికలకు ఇక్కడి నుంచే డబ్బులు వెళుతున్నాయి..**

కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో పోటీ చేసే అన్ని ఎన్నికలకు డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కూడా ...

☞ 3

## ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ప్రపంచ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు



- జట్టు సభ్యులకు తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన ప్రధానమంత్రి
- భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసిందని ప్రశంస
- 'నమో' అని సంతకం చేసిన జెర్సీ ప్రధానికి బహూకరణ

2

## హైదరాబాద్ లో విషాదం..
## డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ యువకుడు
## - పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య

- మల్కాజ్‌గిరిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి ఆత్మహత్య
- కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన
- పోలీసుల ప్రవర్తనతోనే మనస్తాపం చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ

తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : హైదరాబాద్ మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఓ వ్యక్తి, పోలీసులు వ్యవహరించిన తీర-ంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీస్ స్టేషన్ ఎదుటే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది...



వివరాలు 3 లో..

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత..
## - ముగ్గురు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న బలగాలు
- జనవరి నుంచి ఇప్పటివరకు 477 మంది మావోయిస్టుల హతం
- ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వెల్లడి



వివరాలు 3 లో..

## పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలని బండి సంజయ్ నిర్ణయం!

- కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజు చెల్లింపు
- ఈ మేరకు జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసిన బండి సంజయ్
- తన వేతనం నుంచి ఫీజు నిమిత్తం రూ. 15 లక్షలు ఇవ్వాలని నిర్ణయం



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తన నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు ఒక శుభవార్తను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల పదో తరగతి పరీక్ష ఫీజును తాను చెల్లిస్తానని ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు. కరీంనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4,059, సిద్దిపేట జిల్లాలో 1,118, జగిత్యాల జిల్లాలో 1,135, హన్మకొండ జిల్లాలో 1,133 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి పరీక్ష ఫీజుల కోసం దాదాపు రూ. 15 లక్షలు ఖర్చ-వుతుంది.

మిగతా 3 లో..

## కబ్జాదారుల నుంచి భూముల స్వాధీనం..
## 'హైడ్రా'కు మద్దతుగా ర్యాలీలు



- ప్రభుత్వ భూములను కాపాడుతున్న 'హైడ్రా'కు ప్రజల మద్దతు
- కొండాపూర్, మణికొండ ప్రాంతాల్లో స్థానికుల కృతజ్ఞతా ర్యాలీలు
- కొండాపూర్‌లో రూ.30 కోట్ల విలువైన పార్కు స్థలం స్వాధీనం
- మణికొండలో రూ.1000 కోట్లకు పైగా విలువైన పార్కుల పరిరక్షణ
- 'హైడ్రా'కు మద్దతుగా మహిళలు, పిల్లల ప్రదర్శనలు

☞ 3

## జగద్గిరిగుట్టలో అందరూ చూస్తుండగానే యువకుడిపై రౌడీషీటర్ హత్యాయత్నం



- రోషన్ అనే యువకుడిపై కత్తితో దాడి చేసిన బాల్ రెడ్డి
- దాడి ఘటనలో తీవ్రంగా గాయపడిన రోషన్ ఆసుపత్రికి తరలింపు
- రక్తపు మడుగులో ఉన్న రోషన్‌ను చూసి భయాందోళనకు గురైన స్థానికులు

☞ 3

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి..? - రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి..
ఉందని వెల్లడించారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనలో మైనారిటీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ ఒకటే అన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని అన్నారు. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటేనని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలని బండి సంజయ్ నిర్ణయం!

మొదటిపేజీ తరువాయి..
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో ఎక్కువ మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలి వంటి చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలుసుకున్న బండి సంజయ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఫీజును తానే చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఈ మొత్తాన్ని తన వేతనం నుంచి చెల్లించాలని బండి సంజయ్ నిర్ణయించారు.

## హైదరాబాద్ లో విషాదం.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ యువకుడు

### - పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..
వివరాల్లోకి వెళ్తే, దమ్మాయిగూడకు చెందిన సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అనే వ్యక్తిని మల్కాజ్‌గిరి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నారు. అతనికి నిర్వహించిన పరీక్షల్లో బ్రీత్ ఎనలైజర్ రీడింగ్ 120గా నమోదైంది. అయితే, పోలీసులు వ్యవహరించిన తీరుతో మీన్ రెడ్డి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో, అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుటకు చేరుకున్న మీన్ రెడ్డి, తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు, పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ఘటనపై మీన్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ప్రవర్తన కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్

### - రేవంత్ రెడ్డికి సవాల్



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ప్రపంచ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు డెస్క్, నవంబర్ 05 : వన్డే ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం సాయంత్రం తన నివాసంలో ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసిందని ఆయన కొనియాడారు.

మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. ప్రపంచ కప్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'నమో' అని సంతకం చేసిన టీమిండియా జెర్సీని ప్రధానికి మహిళా జట్టు బహూకరించింది.

2017 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. నాడు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని భారత జట్టు ప్రధానిని కలిసింది. ఈ విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అనంతరం మోదీకి ప్రపంచ కప్‌ను అందించారు.




## కబ్జాదారుల నుంచి భూముల స్వాధీనం.. 'హైడ్రా'కు మద్దతుగా ర్యాలీలు

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించేందుకు ఏర్పాటైన 'హైడ్రా' సంస్థకు ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోంది. వందల కోట్ల రూపాయల విలువైన పార్కులు, ప్రజా అవసరాల స్థలాలను కాపాడినందుకు కృతజ్ఞతగా కొండాపూర్, మణికొండ వాసులు ర్యాలీలు నిర్వహించి తమ అభినందనలు తెలిపారు.

వివరాల్లోకి వెళితే, ఇటీవల కొండాపూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో సుమారు రూ.30 కోట్ల విలువైన 2,000 గజాల పార్కు స్థలాన్ని 'హైడ్రా' అధికారులు కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనికి సమీపంలోనే ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల కాలనీలో పాఠశాల వంటి ప్రజా అవసరాల కోసం కేటాయించిన 4,300 గజాల స్థలాన్ని కూడా కాపాడారు. దీని విలువ రూ.86 కోట్లు ఉంటుందని అంచనా. దీంతో ఆనందం వ్యక్తం చేసిన స్థానిక మహిళలు, పిల్లలు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి 'హైడ్రా'కు ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 15 కాలనీల ప్రజలు 'మర్రి చెట్టు' ప్రాంతంలో భారీ ర్యాలీ చేపట్టారు. "మణికొండ థాంక్స్ హైడ్రా" వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. తమ ప్రాంతంలో రూ.1,000 కోట్లకు పైగా విలువైన పార్కులు, ఖాళీ స్థలాలను 'హైడ్రా' కాపాడిందని, నగరాన్ని పచ్చగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తోందని వారు ప్రశంసించారు.

## జగద్గిరిగుట్టలో అందరూ చూస్తుండగానే యువకుడిపై రౌడీషీటర్ హత్యాయత్నం

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 05 హైదరాబాద్ నగరంలోని జగద్గిరిగుట్ట బస్టాండులో ఒక దారుణ సంఘటన చోటుచేసుకుంది. అందరు చూస్తుండగానే ఓ రౌడీషీటర్ ఒక యువకుడిపై కత్తితో హత్యాయత్నం చేశాడు. రోషన్ అనే యువకుడిపై బాల్ రెడ్డి అనే రౌడీషీటర్, మరొక వ్యక్తితో కలిసి కత్తితో పలుమార్లు దాడికి పాల్పడ్డాడు.

ఈ దాడిలో రోషన్ తీవ్రంగా గాయపడటంతో అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రక్తపు మడుగులో ఉన్న రోషన్‌ను చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక లావాదేవీల కోణంలోనే ఈ దాడి జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.



## రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం..! - కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..
అంగీకరించారని తెలిపారు. ఈ మేరకు ఆయన సాక్షి టీవీ ఛానల్ ముఖాముఖిలో మాట్లాడుతూ, ఇంత జరుగుతుంటే అమిత్ షా ఏం చేస్తున్నారని నిలదీశారు.
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శించారు. రైతు బంధు, పెన్షన్ పెంపుకు, తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ ఢిల్లీకి మాత్రం వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర, హర్యానాతో పాటు ఇప్పుడు జరుగుతున్న బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ విధంగా పోరాడుతుందో అందరికీ తెలుసని అన్నారు. డబ్బులు ఇక్కడి నుంచే వెళుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి వేలాది కోట్ల రూపాయలను రాహుల్ గాంధీకి ముడుపుల రూపంలో రేవంత్ రెడ్డి పంపిస్తున్నారని, దానికి బీజేపీ సహకారం కూడా ఉందని ఆరోపించారు.

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత..

### - ముగ్గురు మావోయిస్టుల మృతి

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

**ముమ్మరంగా కూంబింగ్**

2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

## నేటి నుండి యథావిధిగా పత్తి కొనుగోళ్లు

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి,5 నవంబర్, తరంగాలు: నేటి నుండి యథావిధిగా పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి, ఏపీసీ అండ్ కార్యదర్శి , సీఎండీ – సీసీఐ అలాగే జే ఎం ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తో జరిగిన చర్చల ఫలితంగా, నవంబర్ 6వ తేదీ నుండి ప్రారంభం కావలసిన నిరవధిక సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించబడింది.ఈ నేపథ్యంలో, నేటి (నవంబర్ 6) నుండి నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్న మార్కెట్ యార్డులు మరియు జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ రైతులను కోరుతూ ప్రభుత్వం, సీసీఐ మరియు జిన్నింగ్ మిల్లులు సమన్వయంతో కొనుగోళ్లు సజావుగా జరగనున్నందున, రైతులు తమ పత్తిని సమీప మార్కెట్ యార్డులకు తగిన సమయానికి తీసుకురావాలని సూచించారు.

## పత్తిని మద్దతు ధరకు సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేయాలి...

- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని, కొనుగోలు పరిమితి విధానాన్ని రద్దు చేయాలి**
- **రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు**



నడికూడ నవంబర్ 05 తరంగాలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సీసీఐ కేంద్రాలలో పత్తి కొనుగోలు పరిమితిపై విధించిన ఆంక్షలను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు డిమాండ్ చేస్తూ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎంత పత్తి పండిస్తే అంత మొత్తాన్ని మద్దతు ధరకు సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేసేలా అవకాశం ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి రైతులు ఇంత కష్టం మీద పండించిన పంటకు హక్కుగా లభించాల్సిన న్యాయమైన ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని, కొనుగోలు పరిమితి విధానాన్ని రద్దు చేసి, సీసీఐ ద్వారా మొత్తం పంట మద్దతు ధరకు కొనుగోలు చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వరికెల కిషన్ రావు గారు విజ్ఞప్తి చేశారు.

## మైసిగండి దేవస్థానానికి కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి డాక్టర్" విజితా రెడ్డి దంపతులు25.000/- విరాళం అందించారు

- **కేల్వకుర్తి. నవంబర్ 05. తరంగాలు ప్రతినిధి**





కల్వకుర్తి. నవంబర్ 05. తరంగాలు ప్రతినిధి : కార్తీక పౌర్ణమి సందర్భంగా కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ వెల్దండ మాజీ జెడ్పిటిసి దంపతులు డాక్టర్ విజితా రెడ్డి. ఆనంద్ రెడ్డి. ఈరోజు కడ్తాల్ మండలం మైసిగండి లో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అభిషేక నిర్వహించారు. అనంతరం మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా మైసిగండి దేవాలయానికి తన వంతుగా 25వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు దంపతులను ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని సందర్భంగా పురస్కరించుకొని ఈరోజు మైసిగండి మైసమ్మ తల్లి శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగిందని అని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్తీక పౌర్ణానికి వచ్చి దర్శించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని మైసమ్మ తల్లికి మొక్కుకోవడం జరిగిందని అన్నారు

## తన్నీరు హరీష్ రావు ను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





హైదరాబాద్, నవంబర్ 5, తరంగాలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించారు. అనంతరం తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు హన్మంతరావు, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం పెట్టుకున్నానని భర్త కుటుంబ సభ్యులపై భార్య కుటుంబ సభ్యులు వేటకుడవలతో దాడి






కల్వకుర్తి.నవంబర్ 5. తరంగాలు ప్రతినిధి : కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని సంజాపూర్ గ్రామంలో అక్రమ సంబంధం నేపథ్యంలో ఘర్షణ ముగ్గురిని వేటకొడువులతో నరికిన భార్య కుటుంబ సభ్యులు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారిని హైదరాబాద్ కు తరలింపు.పూర్తి వివరాలకు వెళ్తే సంజాపూర్ గ్రామవాసి గుర్రం మల్లేష్ కు వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన శిరీష తో. గతేడాది వివాహం అయింది. మల్లేష్ కు పెళ్లి కంటే ముందే ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది.ఈ విషయం తెలుసుకున్న మల్లేష్ భార్య బంధువులు అతని తండ్రి. జంగయ్య.అమ్మ అలివేలు. తమ్ముడు పరమేష్ లపై వేట కొడవళ్లతో మల్లేష్ యాదవ్ సొంత పొలం దగ్గర దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో మల్లేష్ భార్య శిరీష తమ్ముడు శివ. ప్రశాంత్. రామకృష్ణ. వెంకటేష్. నరేష్. సుభాష్. ఈ ఆరుగురు కలిసి మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులపై దాడి చేయడం జరిగింది, ఈ దాడిలో ఇద్దరి పరిస్థితి విషమం,దాడి చేసిన ఆరుగురు లో ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కల్వకుర్తి సీఐ నాగార్జున మీడియా మిత్రులకు తెలియజేశ–ారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ





జూబ్లీహిల్స్, నవంబర్ 5,తరంగాలు : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , బిజెపి కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోనీ హైమావతినగర్, మోతీ నగర్, శాస్త్రి నగర్, ఎర్రగడ్డ బస్తీలలో నిర్వహించిన ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా బీజేపీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి గెలుపు కోసం పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారంలో ప్రజలు నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలకు జై కొట్టె సందర్భం, బీజేపీ పార్టీకి మంచి అనుకూల స్పందన ప్రజల నుండి వస్తుంది అని, ఈ ఉప ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.వారి వెంట మహిళా మోర్చా నాయకురాలు, డివిజన్ నాయకులు, బూత్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారం వేగం**
- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో జోరుగా పార్టీలోకి చేరికలు**





జూబ్లీహిల్స్, నవంబర్ 5, తరంగాలు అభివృద్ధి,పారదర్శకత, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. ప్రజల మద్దతు విస్తృతంగా లభిస్తున్న ఈ తరుణంలో, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారాలతో పాటు పార్టీ విస్తరణ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శక్తి మరింతగా పెరుగుతోంది.. ఈ సందర్భంగా బోరబండ డివిజన్ నాయకుడు శివకుమార్ గుప్తా ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కి చెందిన 25 మంది యు–వకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కుటుంబంలోకి చేరిన వారికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు గౌరవప్రదమైన స్థానం ఇవ్వబడుతుంది. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికీ అవకాశాలు సమానంగా ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాల ప్రతిరూపం. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాము. జూబ్లీహిల్స్‌లో ఈ ఎన్నిక కాంగ్రెస్ విజయానికి నాంది అవుతుంది, అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు. బోరబండ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# కళ్లుండీ చూడలేని కబోది కిషన్ రెడ్డి

- 11ఏళ్లుగా జూబ్లీహిల్స్ ను పట్టించుకోని కిషన్ రెడ్డి
- ఇవాళ ఏ మొఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు
- ఆరు గ్యారెంటీల అమలుపై కిషన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



జూబ్లీహిల్స్, నవంబర్ 5, తరంగాలు 11 ఎళ్లగా జూబ్లీహిల్స్ ను పట్టించుకోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,ఆరు గ్యారెంటీల అమలుపై మాట్లాడటం హాస్యాస్పదమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలపుడు ప్రజలకిచ్చిన వాగ్దానాలను రేవంత్ సర్కారు ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే, కిషన్ రెడ్డి కళ్లుండీ చూడలేని కబోదిగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న కిషన్ రెడ్డి తన ఎంపీ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఏపాటి నిధులు తెచ్చారో, ఈ మురికివాడల సాక్షిగా సమాధానం చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి మళ్లీ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చారో చెప్పాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి పేదవాడి బ్యాంకు అకౌంటులో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా జూబ్లీహిల్స్ పేదలకు చేసిందేమీ లేదని బండి సుధాకర్ అన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి చేస్తే, ఇంకా ఈ పేదలు సమస్యలతో ఎందుకు సతమవుతున్నరో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు ఇస్తున్నదని, కొత్త రేషన్ కార్డులిచ్చిందని, 70 వేలకు పైగా కొత్త ఉద్యోగాలిచ్చిందన్నారు.

# ధ్వంసమైన రోడ్లకు మహర్దశ

### సీఆర్ఆర్ నిధుల నుండి మూడు కోట్లతో రహదారి పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన

పాలకుర్తి, నవంబర్ 5,తరంగాలు ఇటీవలి వర్షాలతో పాలకుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వాల్మీడి, ముత్తారం గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి, గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించలేక ఇబ్బందులు పడగా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం కష్టమైపోయింది. ఈ పరిస్థితిని గమనించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశ్విని రెడ్డి వెంటనే స్పందించారు. ప్రజల సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో సమావేశమై తక్షణ చర్యలు చేపట్టారు. రహదారి మరమ్మత్తులకు అవసరమైన నిధులు సమకూర్చి, సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో కొత్త రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బుధవారం ఉదయం వాల్మీడి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశ్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల మధ్య రహదారులు ప్రజల జీవన ధార. ఈ రహదారి ద్వారా వాల్మీడి, ముత్తారం, పరిసర గ్రామాల ప్రజలు రోజువారీ రాకపోకలు సాగిస్తారు. వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఈ రోడ్లను నాణ్యమైన పదార్థాలతో మళ్లీ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి మూడు కోట్ల నిధులను కేటాయించాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు పర్యవేక్షణ చేయాలి, అని తెలిపారు. నా ప్రాధాన్యం ప్రజల సౌకర్యం. పాలకుర్తి నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తాను. వర్షాల వల్ల దెబ్బతిన్న ఇతర గ్రామాల రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థల పునర్నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయి, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే వెంట స్పందనకు సంతోషం వ్యక్తం చేస్తూ వర్షాల వల్ల నెలలుగా రోడ్లు పాడైపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పుడు మా సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్న యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు, అని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సానుకూల స్పందనతో రోడ్ల మరమ్మత్తు పనులు త్వరలోనే పూర్తవుతాయని అధికారులు తెలిపారు. పనుల నాణ్యతపై క్రమానుగత పర్యవేక్షణ ఉంటుందని, ధ్వంసమైన రహదారుల స్థానంలో కొత్త రహదారులు త్వరలో రూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు.. పాలకుర్తి మండలంలో ప్రజల జీవన సౌకర్యాలను మెరుగుపరిచే క్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేపట్టిన ఈ చర్యను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామీణ అభివృద్ధికి ఈ రహదారి కీలక పాత్ర పోషించనుంది..





# శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

- కైలాస వాసుని దర్శనం కు పోటేత్తిన భక్తులు
- ఆలయ ప్రాంగణంలో హర హర మహాదేవ శంభో శంకర అంటు భక్తుల నామస్మరణ
- కార్తీక దీపం వెలిగించి మొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు



తరంగాలు మెదక్, నవంబర్ 05 : శివనామస్మరణతో మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న శైవక్షేత్రాలు మారుమోగాయి. హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయికోట గ్రామంలో సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జామున నుండి భక్తులు వచ్చి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక నిర్వహించారు. అత్యంత పెద్దగా బ్రహ్మ సూత్రం తో ఉన్న శివ లింగం కావడంతో ఏకకాలంలో పది మంది దంపతులు అభిషేకం చేయడానికి సౌకర్యంతంగా ఉండడం, పక్కనే అమ్మ వారి ఆలయం చుట్టూ ఉప ఆలయాలు అనేకం విశాలవంతమైన ఆహ్లాదకరమైన వాతావరణం వలన భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే బోళా శంకరునిగా ముత్తాయి కోట గ్రామంలో సిద్దేశ్వర స్వామి వారిగా భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో జిల్లా నలుమూల ల నుండి భక్తులు అధికంగా రావడంతో పాటు ఒక సారి వచ్చిన భక్తులు తిరిగి రావడం విశేషం. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం 25 వేల కార్తీక దీపాలు వెలిగించడం జరిగింది.

# ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి, నవంబర్ 5,తరంగాలు : పాలకుర్తి మండల కేంద్రంలో ఆధునిక వైద్య సేవలందించేందుకు ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా అవసరం. ఇప్పటి వరకు చాలా మంది ప్రజలు సాధారణ చికిత్సల కోసం కూడా వరంగల్ లేదా హైదరాబాద్ నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఈ ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభమవడంతో స్థానిక ప్రజలకు తక్షణ వైద్య సహాయం లభిస్తుంది. ఇది పాలకుర్తి ప్రజల దీర్ఘకాల అవసరాన్ని తీర్చబోతుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మండల నాయకులు, హాస్పిటల్ యాజమాన్యం, తదితరులు, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

జూబ్లీహిల్స్, నవంబర్ 5,తరంగాలు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వివరించిన ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంతో సంక్షేమం గడపగడపకు చేరిందన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలి అన్నారు. నవీన్ యాదవ్ విద్యావంతుడు, స్థానికుడు, నిత్యం ప్రజల్లో ఉంటాడు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ నాయకుడు అని అతడిని గెలిపించడం జూబ్లీహిల్స్ భవిష్యత్ పురోగతికి అవసరం అని వరంగల్ ఎంపీ పిలుపునిచ్చారు. మహిళలతో, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎంపి డాక్టర్ కావ్య ప్రజలను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.





# దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, వాకటి శ్రీహరి



జూబ్లీహిల్స్,నవంబర్ 5, తరంగాలు : దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు,వాకటి శ్రీహరి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఈనెల 11వ తేదీన సీరియల్ నెంబర్.2 పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జవహర్ నగర్ బస్తీ లో తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్య వేదిక దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిలుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు,వాకటి శ్రీహరి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు అడ్లూరి, తుమ్మల, వాకటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో దళితబంధు, ఇల్లు పథకం, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం సాధించే దిశగా కృషి చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూరుస్తుంది. అందుకే ప్రతి ఓటరు ఈ నెల 11వ తేదీన సీరియల్ నెంబర్ 2 పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఘన విజయం సాధింపజేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. దళితుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం రూపకల్పన చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి కొనసాగించే బాధ్యత అందరికీ ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రజాస్వామ్యానికి, దళిత బహుజన సమాజ ఆత్మగౌరవానికి నిదర్శనం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళిత, గిరిజన, మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేస్తున్నామని పేర్కొన్నారు. అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజల మధ్య మమకారంతో, సేవా తపనతో ఉన్న నాయకుడని, ఆయన్ని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలాన్ని చేకూర్చాలని కోరారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, భవిష్యత్తులో మరింత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో దళిత బహుజన సమాజానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.







# హనుమాన్ ఆలయంలో 216 సత్యనారాయణ వ్రతాలు



తరంగాలు మద్నూర్ నవంబర్ 5 : కామారెడ్డి జిల్లాలో కార్తిక పౌర్ణిమ సందర్భంగా మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ హనుమాన్ ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో సావ-ూహికంగా 216 సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. కుటుంబ శ్రేయోభివృద్ధి, ఆరోగ్యం, అన్ని కార్యాల్లో విజయాలు కోరుకుంటూ భక్తులు పాల్గొన్నారు. ఈ వ్రతాలకు దాదాపు 25 సంవత్సరాలుగా ఆలయంలో సంప్రదాయంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సత్యనారాయణ వ్రతం ఆధ్యాత్మిక, శాస్త్రీయ ప్రాముఖ్యం ఉన్నదని పూజారులు పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జుక్కల్ ఎమ్మెల్యే



తరంగాలు మద్నూర్ నవంబర్ 5 : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడుగా నియమితులైన బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయను రాష్ట్ర సచివాలయంలోని ఆయన కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మరియు మంత్రులు సహచర ఎమ్మెల్యేలతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయిలోకి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం
## - భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు





తరంగాలు పటాన్చెరు : పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దీపోత్సవం నిర్వహించారు, ఉమ్మడి జిన్నారం, పటాన్చెరు, రామచంద్రపురం, మండలాల్లో భక్తులతో ఆలయాలు కిక్కిసిపోయాయి ప్రతి సంవత్సరం వచ్చే కార్తీక పౌర్ణమిన 365, దీపాలు వెలిగిస్తే సకల పాపాలు పోతాయని, తద్వారా సకల పుణ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం కార్తీక మాసం అంటే ఆ పరమ శివునికి, ఇష్టమైన మాసం, అని కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపారాధన చేస్తే తన మనసులోని కోరికలను ఆ పరమశివుడు నెరవేరుస్తాడని జనాల నమ్మకం ఇది అనాదిగా వస్తున్న ఆచారం, భక్తిశ్రద్ధలతో కార్తిక మాస ఉపవాసాలు, పాటిస్తారు ఆ పరమశివుడు అన్ని తానై భక్తులను కాపాడుతాడని ప్రజలు నమ్ముతారు

# స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలని వినతి



తరంగాలు ఇబ్రహీంపట్నం, నవంబర్ 5 : మున్సిపల్ పరిధిలో పరిధిలో ఇటీవల శ్రీ ఇందు కాలేజ్ ముందు నూతనంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్స్ తో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే వాటిని తొలిగించాలని కోరుతూ బుధవారం సిఐటియు మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్య నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతూ ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయకుండా స్పీడ్ బ్రేకర్ లు నిర్మించడం ద్వారా ప్రయాణికులు వేగంగా వచ్చి స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీడు బ్రేకర్లను తొలగించి, బారికేడ్ లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా శేరిగూడ నుండి మంగపల్లి వరకు రోడ్ గతంలో 200 పిట్ల రోడ్డును ప్రభుత్వం మార్కింగ్ చేశారు కనుక వెంటనే రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కమిటీ సభ్యులు చెనమోని శంకర్, యెలామోని స్వప్న,బోడ యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







పాలకుర్తి, నవంబర్ 5,తరంగాలు : కార్తీక పౌర్ణమి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం భక్తజనులతో కళకళలాడింది. ఈ పవిత్ర సందర్భంలో భక్తులతో కలిసి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, స్వయంగా గిరిప్రదక్షిణ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అఖండ జ్యోతి ప్రజ్వలన చేసి, భక్తులతో కలిసి దీపారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష మంది భక్తులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు "హర హర మహాదేవ" నినాదాలతో మారుమ్రోగాయి. సాయంత్రం వెలుగుల్లో భక్తుల దీపాల కాంతి దేవస్థానాన్ని మరింత ఆధ్యాత్మికంగా మలచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి అనేది భక్తి, ఆత్మశుద్ధి, సదాచారానికి ప్రతీక. ఈ పవిత్ర రోజున గిరిప్రదక్షిణ చేసి, అఖండ జ్యోతి వెలిగించడం ద్వారా మనలోని చెడు ఆలోచనలు తొలగి, ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుంది. పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రము. ఇక్కడ జరిగే ఉత్సవాల్లో పాల్గొనడం నాకు గౌరవంగా భావిస్తున్నాను, అని తెలిపారు. ఎమ్మెల్యే భక్తుల సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో రహదారి, తాగునీటి, విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను కేటాయించేలా కృషి చేస్తాను, అని చెప్పారు. దేవస్థాన పూజారులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభాలతో స్వాగతించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా ఆలయం ప్రాంగణం సుందరంగా అలంకరించబడింది. భక్తులు స్వామివారి దర్శనానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సాయంత్రం ప్రత్యేక హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భక్తులందరూ దీపాలు వెలిగించి స్వామి దివ్య కృప కోసం ప్రార్థనలు చేశారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే భక్తి భావానికి మంత్ర ముగ్ధులై ప్రశంసలు కురిపించారు. "ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఎమ్మెల్యే ఆలయ ఉత్సవాల్లో పాల్గొని భక్తుల మధ్య ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతున్నారు, అని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ అధికారులు, మండల పార్టీ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, యువకులు, భక్తులు, పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
## - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు









జూబ్లీహిల్స్, నవంబర్ 05, తరంగాలు : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయమని మంత్రి తుమ్మల నాగేశ్వ-రరావు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా, ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు వెంగళరావు నగర్ డివిజన్ లోని జవహర్ నగర్ పరిధిలో 210, 211, 212, 213, 214, 215, 216 బూత్‌లలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, స్థానిక ప్రజలతో మాట్లాడి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నాయకులను ఆదేశించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. పదేళ్లలో రేషన్ కార్డు ఇచ్చారాసన్న బియ్యం ఇచ్చారాడబుల్ బెడ్రూం ఇచ్చారాఅని ప్రజలను అడిగితే ప్రజలే లేదు అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా నిలిచే పార్టీ.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు కానీ బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకున్నారు. ఆ దోపిడి భరించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తిరిగి తీసుకొచ్చారు అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రామ్ నరసింహారెడ్డి, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, పర్వతగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఇంచార్జిలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం
## - జేఏసీ మండల కన్వీనర్ నేరేళ్ల రామకృష్ణ గౌడ్

టేకుమట్ల తరంగాలు నవంబర్ 5 : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేవరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగిస్తామని టేకుమట్ల మండల జేఏసీ కన్వీనర్ నేరేళ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. "మేము ఎంతో మాకు అంత "అనే నినాదంతో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు తలపెట్టిన నాలుగు రోజుల దీక్ష లో బుధవారం మండల బీసీ రిజర్వేషన్ సాధన సమితి కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ హాజరై, దీక్షలో కూర్చుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు బిసి వాదాన్ని బలపరుస్తూ తమ తమ ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.




విద్యార్థులు పాల్గొన్న ప్రతి ఉద్యమం ఫలించిందని, నేడు బీసీ రిజర్వేషన్ సాధించేవరకు విద్యార్థి లోకం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ఓయూ ప్రెసిడెంట్ మాడుగుల వెంకట్, సామ్రాట్, కె.వి గౌడ్, రాజారాం యాదవ్, అశోక్ లు పాల్గొన్నారు.

# వల్లూ ర్ గ్రామంలోని ఎస్ సి బాలుర హాస్టల్లో విద్యార్థులకు త్రాగు నీటి ..మరుగుదొడ్ల సమస్యలు

- పట్టించుకోని హాస్టల్ వార్డెన్ .. జిల్లా ఎస్ సి సంక్షేమ అధికారులు..
- విద్యార్థులకు నాణ్యతలేని భోజనాలు..
- తనిఖీలను నిర్వహించని అధికారులు..







తరంగాలు, వల్లూర్, ( ఇటిక్యాల ), నవంబర్ 5 : జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజక వర్గం వల్లూ ర్ గ్రామంలోన. తెలంగాణ రాష్ట్రం ఎస్ సి సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ ఏర్పాటై ఉన్నది. ఈ ఎస్ సి హాస్టల్ లో జిల్లాలోని వివిధ గ్రామ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు హాస్టల్లో ఉండి, మండల ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు దాదాపు 80 మంది నుండి 100 వరకు ఆయా తరగతుల విద్యార్థులు ఉంటున్నట్లు సమాచారం తెలుస్తుంది. గత కొన్ని నెలల నుండి వల్లూ ర్ గ్రామములోని ఎస్ సి బాలుర హాస్టల్లో విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఏర్పడి ఉన్నది. ప్రభుత్వం వేల రూపాయలు నిధులను కేటాయించి విద్యార్థులు మంచిగా త్రాగునీటి నీ త్రాగేందుకు, త్రాగునీటి సౌకర్యం కల్పిస్తుంది. విద్యార్థులు ఫిల్టర్ నీటిని తాగేందుకు కోసం, ఫిల్టర్ ప్లాంట్ ను హాస్టల్ లోని వంట గదిలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫిల్టర్ నీటి సౌకర్యం మిషన్ పని చేయకపోవడంతో, గత కొన్ని రోజుల నుండి మిషన్ భగీరథ పథకం నీటిని ఎస్ సి హాస్టల్ లోని విద్యార్థులు నీటిని త్రాగుతూ ఉంటున్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉపయోగించే మరుగుదొడ్ల గదులు పరిశుభ్రంగా ఉండడంతో మరుగుదొడ్ల కొన్ని నిరుపయోగంగా ఉంటున్నాయి. ఇక్కడి హాస్టల్ విద్యార్థులు ప్రతిరోజు మరుగుదొడ్లకు మూత్రశాలలకు కోసం, ఆరు బయటకు స్థలంలోకి విద్యార్థులు వెళుతున్న పరిస్థితి వల్లూ ర్ గ్రామంలోని ఎస్ సి హాస్టల్ బాలుర విద్యార్థులకు ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఎస్ సి సాంఘిక సంక్షేమ హాస్టల్ల ను తనకి చేయాల్సిన సంబంధిత తెలంగాణ రాష్ట్రం స్థాయి ఎస్ సి హాస్టల్స్ అధికారులు, జోగులాంబ గద్వాల్ జిల్లా, జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించలేకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతిరోజు అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు ఉదయం సమయంలో టిఫిన్లు భోజనాలు, రాత్రి సమయంలో అన్నం కూరగాయలు తదితర వాటిని భోజనాల సమయంలో విద్యార్థులకు వార్డెన్ ఇవ్వడం లేదని విద్యార్థుల నుండి ఆరోపణలు ఉన్నాయి. ఎస్ సి బాలుర హాస్టల్ లో సమస్యలను విద్యార్థులు ఇక్కడి ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితిలో, వల్లూ ర్ గ్రామములోని ఎస్ సి. సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ లోని విద్యార్థులు ఉంటున్నారు. ఇక్కడి హాస్టల్ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ద్వారా అందించే వివిధ రకాల తదితర వాటిని, హాస్టల్ వార్డెన్ , జిల్లాస్థాయి అధికారులు ఇవ్వలేకపోతు ఉంటుండడం గమనార్హం.

# జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం

## స్కీం- 99- 100 ప్యాకేజ్ ల కాల్వల పనులు ముందుకు సాగవు..

- పనుల పేరుతో నిధులు స్వాహా కాంట్రాక్టర్లు పట్టించుకోరు
- 99 -100 ప్యాకేజ్ పనులపై ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండదు
- కాంట్రాక్టుల ద్వారా పనులు ఎప్పటికప్పుడు చేయించారు
- ప్రజల డబ్బుతో అధికారులకు నెల నెల వేల, లక్షల్లో జీతాలు







తరంగాలు, జోగులాంబ గద్వాల్ జిల్లా, (ఇటిక్యాల), నవంబర్ 5 : గతంలో మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో గద్వాల్ తాలూకా, అలంపూర్ తాలూకా లు ఉండినప్పుడు, గద్వాల్ తాలూకాలోని కృష్ణానది నీటిని, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీం నుండి, 99 ప్యాకేజ్ , 100 నెంబర్ ప్యాకేజ్ పనుల పేరుతో , దాదాపుగా 2 లక్షల ఎకరాల వరకు రైతుల వ్యవసాయ పొలాలకు సర్వే చేసిన ప్రకారంగా. మెయిన్ కెనాల్స్ పనులు చేపట్టి , పిల్ల కాలువల పనులు చేపట్టి, జవహర్ నెట్టెంపాడు కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీం ద్వారా గత ప్రభుత్వాలు సాగునీరును అందించేందుకు చర్యలు తీసుకున్నాయి. జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కిన్ పనులు మొదటి విడత పనులు ధరూర్ మండలం ఉప్పేర్ గ్రామం దగ్గర. రెండవ విడత పనులు ధరూర్ మండలం మార్లబీడు గ్రామం సమీపంలో, జవహర్ టెంపర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీము పనులు చేపట్టేందుకు ఇంజనీరింగ్ అధికారులు డిజైన్ చేసినట్లు సమాచారం. గద్వాల్ తాలూకాలో అలంపూర్ తాలూకాలో దాదాపు 8 మండలాలలో, 148 గ్రామాల పరిధిలోని వ్యవసాయ భూములకు, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీం పనులు చేపట్టేందుకు కృష్ణానది నీటిని , రైతుల వ్యవసాయ పొలాలకు నీరును అందించేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు ఇంజనీరింగ్ అధికారుల నుండి సమాచారం తెలుస్తుంది. 99 ప్యాకేజ్ పనులు - 100 ప్యాకేజీ పనులు గత కొన్ని సంవత్సరాల నుండి పనులు పూర్తికాక, కాంట్రాక్టర్ల ద్వారా ముందుకు సాగడం లేదు. జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీం పనుల పేరుతో, ఐదు సంవత్సరాలకు ఒకసారి ఏర్పడుతున్న ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు. కాలువల పనుల పేరుతో నిధులు స్వాహా అయితున్నాయి తప్ప పనులు పూర్తి కావడం లేదు రైతుల నుండి ఆరోపణలు ఉన్నాయి. జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీము పనులకు దాదాపుగా 2731.47 కోట్ల బడ్జెట్ నిధులతో పనులు చేపడుతున్నట్లు సమాచారం తెలుస్తుంది. జవహర్ నెట్టెంపాడు 1 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్కీమ్ మొదటి విడత పనులు ధరూర్ మండలం గూడెం దొడ్డి గ్రామం దగ్గర నీటిని నిలువ చేసే రిజర్వాయర్ పనులు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టారు. గద్వాల్ తాలూకా పరిధిలో 99 ప్యాకేజీ పనులు దాదాపుగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులు2025 నవంబర్ నెల వచ్చిన వరకు పూర్తి కావడం లేదని సమాచారం తెలుస్తుంది. అలంపూర్ తాలూకాలో ఇటిక్యాల మండలంలో 100 ప్యాకేజీ పనుల కు 50 కిలోమీటర్లకు పైగా గత కొన్ని సంవత్సరాల నుండి కాల్వల నిర్మాణం పనులు, బ్రిడ్జిల నిర్మాణం పనులు పూర్తి కాక, రైతుల వ్యవసాయ పొలాలకు నీళ్లు రావడం లేదు. గోపాల్ దిన్నె ,పెద్ద దిన్నె, మొగలి రావుల్ చెరువు, ఇటిక్యాల, శివంపల్లి, నక్కలపల్లి, చాగాపూర్, షాబాద్, బుడ్డా రెడ్డిపల్లి, శనిగపల్లి, బట్లదిన్నె ,వేముల, వావిలాల, సాతర్ల, తదితర గ్రామాల వ్యవసాయ రైతుల పొలాలకు 2025 నవంబర్ నెల వచ్చిన, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కాలువల ద్వారా నీళ్లను రప్పించేందుకు కాంట్రాక్టుల ద్వారా ఇంజనీరింగ్ అధికారులు చర్యలను చేపట్ట లేకపోతున్నారు. వర్షాలకు వచ్చిన నీరు కాలువలో నిండిన నీరు కనపడుతూ ఉంటాయి. ఇంజనీరింగ్ అధికారులకు సిబ్బందికి, పై స్థాయి నుండి కిందిస్థాయి ఉద్యోగ సిబ్బంది వరకు ప్రజల డబ్బుతో ప్రతి నెల నెల వేల, లక్షల రూపాయలను జీతాలు తీసుకుంటున్న. జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పథకం పనులు పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల ద్వారా చర్యలను చేపట్టలేకపోతున్నారు. ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమని, వివిధ గ్రామాలలోని రైతులు ఆరోపిస్తున్నారు.

# మంచినీళ్లు రాక దళిత కాలనీ ప్రజల ఇక్కట్లు

### సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ...



టేకుమట్ల తరంగాలు నవంబర్ 5 : మండలంలోని సోమనపల్లి గ్రామ పరిధి దళిత కాలనీకి పది రోజులుగా మంచినీళ్లు రాక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని, దీంతో బోరు నీళ్లు తాగుతూ జ్వరాలు , జలుబు, దగ్గు బారిన పడుతున్నారని తెలిపారు. ఈ విషయం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా స్పెషల్ ఆఫీసర్ లు పట్టించుకోవడంలేదని అన్నారు తక్షణమే వారిపై చర్య తీసుకొని మంచినీళ్లు అందించాలని డిమాండ్ చేశారు .దళిత కాలనీలో ఏ సమస్యలు ఉన్న అధికారులు కాలయాపన చేస్తూ పట్టించుకోవడం లేదని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారపల్లి కొండయ్య, జీడి సమ్మయ్య, అంబాల సమ్మయ్య, జీడి సృజన, రామ్, యాకూబ్, జీడి రాజు, అంబాల రమ పాల్గొన్నారు.

# మద్నూర్ మండల సమాఖ్య సభ్యులకు శిక్షణ





తరంగాలు మద్నూర్ : మద్నూర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామ సంఘం అధ్యక్షులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. (రెండు రోజులు)ఈ శిక్షణ కార్యక్రమంలో ఓరుగల్లు మహాసమాఖ్య నుండి వచ్చిన సీనియర్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు అనూరాధ మరియు శ్రీలత పాల్గొని శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణలో సంఘాలకు పంచ సూత్రాలు ఏర్పాటు, కట్టుబాట్లు, సంఘం లీడర్ల విధులు బాధ్యతలు, పుస్తక నిర్వహణ గురించి మాట్లాడారు. అలాగే గ్రామ సంఘానికి సబ్ కమిటీలు ఏర్పాటు,గ్రామ సంఘం కార్యాలయ నిర్వహణ, గ్రామ సంఘం పాలకవర్గం విధులు బాధ్యతలు,మరియు ఆడిట్ గురించి వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ గ్రామ సంఘాల నుండి వచ్చిన గ్రామ సంఘం అధ్యక్షులు మరియు మండల సమాఖ్య పాలకవర్గం రేణుక,లక్ష్మి,సవిత , ఏపీఎం కే జగదీష్ కుమార్ మండల సమాఖ్య అకౌంటెంట్ నర్సింగ్ రెడ్డి మరియు సిసి లు సంగీత,అనిల్,రాజశ్రీ,సుమిత్ర బాబన్ సింగ్ ,మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ క్రైస్తవ సంఘాల సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే



తరంగాలు న్యూస్ మద్నూర్ : కామారెడ్డి జిల్లా జూబ్లీహిల్స్ నియోజకవర్గ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి స్పందించిన తీరుకు ధన్యవాదాలు తెలిపి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ తో కలిసి పాల్గొనడం జరిగింది.

# 'చికిరి' అంటే ఏంటి?.. రామ్ చరణ్ 'పెద్ది' ఫస్ట్ సింగిల్ వెనుక ఆసక్తికర కథ!




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'. ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి పాటను విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. 'చికిరి చికిరి' అంటూ సాగే ఈ పాట పుట్టుక వెనుక ఉన్న ఆసక్తికర సంభాషణను వివరిస్తూ మేకర్స్ ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌తో దర్శకుడు బుచ్చిబాబు జరిపిన సంభాషణ ఈ వీడియోలో ఉంది. 'పెద్ది' ఫస్ట్ షాట్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందని, ఇప్పుడు సెకండ్ షాట్ రూపంలో తొలి పాటను సిద్ధం చేయాలని బుచ్చిబాబు కోరారు. పాట సిచ్యుయేషన్ గురించి రెహమాన్ అడగ్గా, పల్లెటూళ్లలో కాటుక అవసరం లేని అందమైన కళ్లు... ముక్కుపుడక అక్కర్లేని తీరైన ముక్కు కలిగి ఉన్న అందమైన అమ్మాయిని 'చికిరి' అని పిలుస్తారని బుచ్చిబాబు వివరించారు. అలాంటి అమ్మాయిని హీరో చూసే సన్నివేశం అని రెహమాన్ క విడమర్చి చెప్పారు. అయితే 'చికిరి' అనే పదం రెహమాన్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. "చికిరి అంటే ఏమిటి?" అని అడిగి తెలుసుకున్న ఆయన, ఆ పదాన్నే హుక్ వర్డ్‌గా చేసుకుని ట్యూన్ కడతానని చెప్పారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు తన చిన్ననాటి జ్ఞాపకాలను రెహమాన్‌తో పంచుకున్నారు. తాను ఏడో తరగతిలో ఉన్నప్పుడు తన కజిన్ బాబీ ఇచ్చిన 'బొంబాయి' సినిమా పాటల క్యాసెట్ విన్నప్పటి నుంచి ఆయనకు పెద్ద అభిమానిని అయ్యానని తెలిపారు. 'పెద్ది' కథ ఫైనల్ అయ్యాక సంగీత దర్శకుడిగా మరో ఆలోచన లేకుండా రెహమాన్‌నే ఎంచుకున్నట్లు బుచ్చిబాబు తన మనసులోని మాటను బయటపెట్టారు. ప్రముఖ గాయకుడు మోహిత్ చౌహాన్ ఆలపించిన 'చికిరి చికిరి' పూర్తి పాటను నవంబర్ 7న విడుదల చేయనున్నారు. ఇక 'పెద్ది' సినిమాను 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాం□.

# కమల్ హాసన్ నిర్మాతగా రజనీకాంత్ 173వ చిత్రం..



తమిళ చిత్ర పరిశ్రమలో ఓ అద్భుతం ఆవిష్కృతం కానుంది. దశాబ్దాలుగా వెండితెరపై తమ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఇద్దరు దిగ్గజాలు కమల్ హాసన్, రజనీకాంత్ ఇప్పుడు కొత్త పాత్రల్లో చేతులు కలపనున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, లోకనాయకుడు కమల్ హాసన్ నిర్మాతగా ఓ భారీ చిత్రం రాబోతోంది. ఈ చారిత్రక ప్రాజెక్ట్‌ను కమల్ హాసన్ నిర్మాణ సంస్థ 'రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్' నిర్మించనుంది. బుధవారం ఈ సంచలన ప్రకటన వెలువడింది. రజనీకాంత్ 173వ చిత్రంగా రానున్న ఈ సినిమాకు (#Thalaivar173) సుందర్ సి దర్శకత్వం వహించనున్నారు. ఇది ఒక మాగ్నమ్ ఓపస్ చిత్రమని కమల్ హాసన్ తెలిపారు. ఈ విషయాన్ని తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించిన ఆయన, తన స్నేహితుడు రజనీకాంత్‌తో దిగిన ఫొటోను పంచుకున్నారు. తమ స్నేహాన్ని వర్ణిస్తూ ఓ తమిళ కవితను కూడా పోస్ట్ చేశారు. "భారతీయ సినిమాలోని ఇద్దరు మహోన్నత శక్తులను ఈ ప్రాజెక్ట్ ఏకం చేయడమే కాకుండా, కమల్ హాసన్-రజనీకాంత్ మధ్య ఉన్న ఐదు దశాబ్దాల స్నేహానికి, సోదరభావానికి ఇది నిదర్శనం. వారి బంధం ఎందరో కళాకారులకు స్ఫూర్తినిస్తూనే ఉంది" అని రాజ్‌కమల్ ఫిలింస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. తమ సంస్థ 44 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపింది. రజనీకాంత్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, సుందర్ సి దర్శకత్వ ప్రతిభ, కమల్ హాసన్ నిర్మాణ విలువలు ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళతాయని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ సంస్థ 2027 సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనుంది. ఇటీవల రజనీకాంత్ సినీ పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కమల్ హాసన్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ఆయనతో సినిమా నిర్మిస్తుండటం కోలీవుడ్‌లో పండగ వాతావరణాన్ని సృష్టించింది.

# సినిమా ప్రారంభోత్సవానికి

## హైదరాబాద్‌కు వచ్చిన కుంభమేళా 'మోనాలిసా'





2025 మహా కుంభమేళాలో పూసలు అమ్ముతూ అందరి దృష్టిని ఆకర్షించిన మోనాలిసా గుర్తుండే ఉంటుంది. ప్రస్తుతం ఆమెకు చిత్ర పరిశ్రమలో డిమాండ్ పెరుగుతోంది. బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి తన కొత్త చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'లో అవకాశం ఇచ్చారు. అంతేకాకుండా, ఆమె మలయాళంలో నాగమ్మ అనే సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందాల భామ మోనాలిసా తెలుగు తెరపై కూడా కనిపించనున్నారు. క్రష్, ఇట్స్ ఒకే గురు వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న చరణ్ సాయి హీరోగా, మోనాలిసా హీరోయిన్‌గా శ్రీను కోటపాటి దర్శకత్వంలో 'లైఫ్' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్ర ప్రారంభోత్సవం కోసం మోనాలిసా హైదరాబాద్ వచ్చింది. శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్‌పై అంజయ్య విరిగినేని, ఉషా విరిగినేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# 'ది గర్ల్‌ఫ్రెండ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు



'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం ఈ శుక్రవారం (నవంబర్ 7) ప్రేక్షకుల ముందుకు రానుంది.

రష్మిక మందన్న ప్రధాన పాత్రలో, అల్లు అరవింద్ సమర్పణలో వస్తున్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్లు అరవింద్ ఈ విషయాన్ని వెల్లడించారు. కథానాయిక రష్మిక వేరే సినిమా షూటింగ్‌తో బిజీగా ఉండటమే ఇందుకు కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ వేడుకకు విజయ్ దేవరకొండను ఆహ్వానించాలని భావించామని, కానీ రష్మికే అందుబాటులో లేనప్పుడు ఆయనను పిలవడంలో అర్థం లేదని అల్లు అరవింద్ చమత్కరించారు. "హీరోయిన్ రష్మిక కాబట్టి విజయ్‌ను పిలిస్తే బాగుంటుందనుకున్నాం. కానీ ఆమే రానప్పుడు, విజయ్ వచ్చి ఏం లాభం?" అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఇదే సందర్భంగా 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా గురించి మాట్లాడుతూ, బడ్జెట్ పరంగా ఇది తనకు ఒక రిస్క్ అని అల్లు అరవింద్ అన్నారు. "ప్రతి సినిమా ఒక రిస్కే. ఎంత పెద్ద దర్శకులకైనా విడుదల సమయంలో టెన్షన్ ఉంటుంది" అని పేర్కొన్నారు. అయితే, ఈ చిత్రంలో రష్మిక నటన అద్భుతంగా ఉందని, ఆమెకు జాతీయ అవార్డు వస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రశంసించారు. ఈ సినిమా అందరినీ ఆలోచింపజేస్తుందని తెలిపారు. ప్రెస్‌మీట్‌కు హాజరు కాలేకపోయిన రష్మిక, సోషల్ మీడియా ద్వారా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "మరో సినిమా షూటింగ్‌లో ఉన్నందున రాలేకపోయాను. నా తొలి సోలో చిత్రం కావడంతో 'ది గర్ల్‌ఫ్రెండ్' నాకు చాలా ప్రత్యేకం. ఇలాంటి కథలకు ప్రేక్షకుల మద్దతు అవసరం" అని ఆమె పేర్కొన్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో సినిమా అద్భుతంగా వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో మీడియా అడిగిన ఇతర ప్రశ్నలకు కూడా అల్లు అరవింద్ సమాధానమిచ్చారు. 'సరైనోడు' సీక్వెల్ గురించి స్పందిస్తూ, ఒకవేళ ఆ సినిమా కార్యరూపం దాల్చితే గీతా ఆర్ట్స్ బ్యానర్‌పైనే నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల బండ్ల గణేశ్ చేసిన విమర్శలపై బదులిస్తూ, "నాకంటూ ఒక స్థాయి ఉంది, అందుకే నేను మాట్లాడను" అని సున్నితంగా ఆ విషయాన్ని దాటవేశారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన

# అసలు కథ ఇప్పుడే మొదలు .. క్రైమ్ థ్రిల్లర్ నుంచి సీజన్ 2




ఈటీవీ విన్ నుంచి వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో, వర్ష బొల్లమ్మ ప్రధానమైన పాత్రను పోషించింది. కనకమహాలక్ష్మి పాత్రను ఆమె పోషించింది. 6 ఎపిసోడ్స్ గా ఈ సిరీస్ ను అందించారు. ఆగస్టు 14వ తేదీ నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. కథాకథనాల పరంగా ఈ సిరీస్ మంచి మార్కులు కొట్టేసింది. అడవిగుట్టను ఆనుకుని ఉన్న రేపల్లె గ్రామం .. అటు వైపు వెళ్లడానికి ఎవరూ సాహసించరు. ఆ ఊరుకి చెందిన పెళ్లీడు పిల్లలు అదృశ్యమవుతూ ఉంటారు. అయినా కారణాలు అన్వేషించే సాహసం ఎవరూ చేయరు. అలాంటి పరిస్థితులలో ఆ గ్రామానికి వచ్చిన కనకానికి, చంద్రిక కేసు నుంచి అనుమానం మొదలవుతుంది. దాంతో ఆమె తీగలాగడం మొదలుపెడుతుంది. ప్రెసిడెంట్ ఆగ్రహానికి గురవుతుంది. ఇలా ఈ కేసు పూర్తి కాకముందే ఫస్టు సీజన్ పూర్తయింది. ఇప్పుడు ఈ సిరీస్ నుంచి రెండో సీజన్ ను వదలడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అందుకు సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నట్టుగా అధికారిక ప్రకటన వచ్చేసింది. వచ్చేనెలలో మొదలుకానున్న సీజన్ లో, థ్రిల్స్ .. మిస్టరీ .. ఎమోషన్స్ రెట్టింపు కానున్నట్టుగా చెప్పారు. దాంతో సీజన్ 2 మరింత ఉత్కంఠను రేకెత్తించడం ఖాయంగానే కనిపిస్తోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU** & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463** & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**